www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 240 | బుధవారం | 29- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4


## లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



3

## రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు..

- 31న ప్రసంగించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



తొలిఅడుగు, న్యూఢిల్లీ :పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. పార్లమెంట్ సమావేశాలు రెండు విడుతల్లో

2

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఎలా ఇద్దాం?

- సరఫరా ఎలా చేయాలో అధ్యయనం చేయండి - అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తొలిఅడుగు, హైదరాబాద్ : ఇందిరమ్మ ఇళ్లకు ఏవిధంగా ఇసుక సరఫరా చేయాలనే అంశంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దీనికోసం ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్‌తో ఓ అధ్యయన కమిటీని నియమించారు. వారంలోపు అధ్యయనాన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా... గనుల శాఖపై సచివాలయంలో సీఎం రేవంత్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో లబ్ధిదారులకు ఇసుక ఏవిధంగా సరఫరా చేయాలనే దానిపై అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఏటేటా నిర్మాణాలు పెరుగుతున్నా ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆశించినంత ఆదాయం రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి

2



## జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు..


- తీవ్ర నిరసన వ్యక్తం చేసిన ఇండియా



తొలిఅడుగు, న్యూఢిల్లీ: భారతీయ జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు జరిపింది. ఇవాళ ఉదయం జరిగిన ఈ ఘటనలో ఇద్దరు మత్స్యకారులు గాయపడ్డారు. ఈ ఘటన పట్ల భారత సర్కారు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. 13 మందితో వెళ్తున్న నౌకపై జరిగిన

2

# అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు



- ఏది సరైన పనో ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారు
- ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉంది
- మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



తొలిఅడుగు, వాషింగ్టన్ : అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

2

## రేపే మౌనీ అమావాస్య..

- ఒక్క రోజే కుంభమేళాలో 10 కోట్ల మంది పుణ్య స్నానాలు



తొలిఅడుగు, ప్రయాగ్‌రాజ్: త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. ఇప్పటికే 15 కోట్ల మంది మహాకుంభ్‌లో అమృత స్నానాలు చేశారు. అయితే రేపు మౌనీ

2

## 30 రోజుల పెరోల్‌పై రిలీజైన గుర్మీత్ రామ్ రహీమ్



తొలిఅడుగు, చండీఘడ్: డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ హర్యానాలోని రోహతక్ జైలు నుంచి

2

# అన్న క్యాంటీన్ల సంచలన నిర్ణయం

## మద్యం తాగిన వారికి నో ఎంట్రీ అంటూ బోర్డులు

తొలిఅడుగు, అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన అన్న క్యాంటీన్లలో కొత్త చిక్కు ఎదురవుతోంది. రూ.5కే భోజనం పెడుతుండటంతో కొంతమంది తాగుబోతులు కూడా ఇక్కడకు వచ్చి తోటివారితో, సిబ్బందితో గొడవలకు దిగుతున్నారు. ఈ క్రమంలో ఒంగోలులోని అన్న క్యాంటీన్ నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మద్యం తాగిన వారికి నో ఎంట్రీ అంటూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు రూ.5కే భోజనం లభిస్తుండటంతో చాలామంది నిరుపేదలు అన్న క్యాంటీన్లపై ఆధారపడుతున్నారు. అయితే కొంతమంది తాగుబోతులు కూడా అన్న క్యాంటీన్లకే వస్తున్నారు. వచ్చిన వాళ్లు కామ్‌గా భోజనం




చేసి వెళ్లకుండా.. సిబ్బంది, ఇతర కస్టమర్లతో గొడవలకు దిగుతున్నారు. ఫూటుగా మద్యం తాగి వచ్చి ఇంకా అన్నం వేయాలి.. కూరలు వేయాలంటూ సిబ్బందిని డిమాండ్ చేయడంతో పాటు గొడవలకు దిగుతున్నారు. దీంతో వీరిని ఎలా కంట్రోల్ చేయాలో అర్థంగాక క్యాంటీన్ నిర్వాహకులు ఒక నిర్ణయానికి వచ్చారు. మద్యం తాగి వచ్చిన వారికి అన్న క్యాంటీన్లలో టోకెన్ ఇచ్చేది లేదంటూ బయట హెచ్చరిక బోర్డులు పెట్టారు. మద్యం తాగడానికి సరిపడా డబ్బులు ఉన్న వాళ్లు హోటల్‌కే వెళ్లి తినాలని, రూ.5కే భోజనం అనేది కేవలం నిరుపేదలకు మాత్రమేనని నిర్వాహకులు చెబుతున్నారు.

## అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలు



ఫిర్యాదుతో మరోసారి కూల్చివేతలు

తొలిఅడుగు, హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా మరోసారి కూల్చివేతలు చేపట్టింది. అమీన్‌పూర్ పద్మావతి లేఅవుట్‌లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరికొందరు కలిసి వేసిన ఫెన్సింగ్‌ను మంగళవారం హైడ్రా సిబ్బంది తొలగించారు. పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారంటూ బాధితుల ఫిర్యాదు మేరకు ఈ ఫెన్సింగ్‌ను కూలగొట్టారు. సర్వే నంబర్ 193,194, 323లోని 24 ఎకరాల స్థలంలో నిర్మించిన ప్రహరీని గతంలోనే హైడ్రా

2

# రెండు విడుతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు..

మొదటిపేజీ తరువాయి ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతాయి. ఇక రెండో విడుత సమావేశాలు మార్చి 10న మొదలై.. ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. మంగళవారం విడుదలైన పార్లమెంటరీ బులిటెన్ ప్రకారం.. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న లోక్‌సభలో కేంద్ర బడ్జెట్-2025ను ప్రవేశపెడుతారు. అంతకుముందు రోజు రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం తర్వాత అరగంట తర్వాత.. రాజ్యసభ కార్యకలాపాలు మొదలవుతాయి. పార్లమెంట్ సమావేశాలకు ముందురోజు జనవరి 30న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. రాబోయే సమావేశాల్లో సభను సజావుగా నిర్వహించేందుకు ప్రతిపక్ష నాయకులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గతంలో సమావేశాలు జరిగిన తీరును ప్రస్తావించారు. రెండు సెషన్లలో పార్లమెంట్ సమావేశాల్లో గందరగోళం నెలకొంది. దాంతో పార్లమెంట్ ప్రతిష్ట దెబ్బతిందని.. ఈ సమావేశాల్లోనైనా ప్రతిపక్ష నాయకులు, ఇతర ఎంపీలు చర్చల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షం సహకరిస్తేనే పార్లమెంట్ పని చేయడంతో పాటు చర్చలు జరుగుతాయన్నారు. ఈ సారి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సమతుల్య బడ్జెట్‌ను ప్రవేశపెడుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సారి బడ్జెట్ బాగుటుందని అందరూ ఆశిస్తున్నారని తెలిపారు.

# జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు..

మొదటిపేజీ తరువాయి తీవ్రంగా గాయపడినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. గాయపడ్డ ఆ జాలర్లకు ప్రస్తుతం జాఫ్నా ఆస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారు. లంక దౌత్యవేత్తను పిలిపించిన విదేశాంగ శాఖ.. తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఎటువంటి పరిస్థితుల్లోనూ బలప్రయోగం ఆమోదయోగ్యం కాదు అని విదేశాంగ శాఖ తెలిపింది. శ్రీలంక, భారత్ మధ్య ఉన్న జాలర్ల సమస్యను పరిశీలించాలని విదేశాంగ శాఖ తెలిపింది.

# రేపే మౌనీ అమావాస్య..

మొదటిపేజీ తరువాయి కుంభమేళాకు ఒక్క రోజే సుమారు పది కోట్ల మందికిపైగా వచ్చే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీని కోసం యూపీ సర్కారు భారీగా ఏర్పాట్లు చేస్తున్నది. గడిచిన 17 రోజుల్లో ప్రతి రోజూ సుమారు కోటి మంది వరకు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. బుధవారం మౌనీ అమావాస్య కోసం భారీ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఏఐ ఆధారిత సీసీ కెమెరాలను అమర్చారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌ను నో వెహికిల్ జోన్‌గా ప్రకటించారు. సంగంకు వెళ్లే స్థానికులు ఫోర్ వీలర్లను కాకుండా, టూ వీలర్లను వాడాలని ప్రభుత్వం సూచించింది.

**మౌనీ అమావాస్య ప్రత్యేకతేంటి..**

మౌనీ అమావాస్య రోజున నదీ స్నానం విశేషమైంది. మహాకుంభమేళాలో అమావాస్య రోజున నిర్వహించే స్నానాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 6.45 నిమిషాలకు .. త్రివేణి సంగమంలో స్నానం ఆచరించే భక్తులపై పూలవర్షం కురిపించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. షాహి స్నానం నిర్వహించే తేదీల్లో.. నాగ సాధువులు, అకాడాలు భారీ ర్యాలీగా నదీ తీరానికి చేరుకుంటారు. అమృత స్నాన దినాల్లో అదే ఆకర్షణీయమైంది. అయితే సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి.. ఒకే రేఖలోకి రావడం వల్ల.. పవిత్ర నదుల ఆధ్యాత్మిక శక్తి మరింత దిగ్విణీకృతం అవుతుందని భావిస్తారు.

హిందూ క్యాలెండర్‌లోని మాఘ కృష్ణ అమావాస్య రోజున.. మౌనీ అమావాస్య వస్తుంది. అమృత స్నాన దినాల్లో.. మౌనీ అమావాస్య స్నానమే ప్రత్యేకమైందిగా భావిస్తారు. ఈ రోజున పవిత్ర నదీ జలం అమృతంలా మారుతుందని చెబుతుంటారు. మౌనీ అమావాస్యను సాధువులు స్నానం చేసే రోజు అని కూడా పేర్కొంటారు. సాంప్రదాయకర రీతిలో మౌనంగా మౌనీ అమావాస్య రోజున స్నానాన్ని ఆచరిస్తారు. జనవరి 28, 29, 30 తేదీల్లో ప్రయాగ్‌రాజ్‌లో స్కూళ్లకు సెలవు ప్రకటించారు.

# 30 రోజుల పెరోల్‌పై రిలీజైన గుర్మీత్ రామ్ రహీమ్

మొదటిపేజీ తరువాయి



అతనికి 30 రోజుల పెరోల్ మంజూరీ చేశారు. సిర్సాలో ఉన్న డేరా ప్రధాన కార్యాలయానికి ఆయన వెళ్లిపోయారు. రోహతక్‌లోని సునరియా జైలులో గుర్మీత్ శిక్ష అనుభవిస్తున్నారు. రేప్ కేసులో నిందితుడైన గుర్మీత్ 2017లో జైలుకు వెళ్లాడు. అయితే జైలు నుంచి బయటకు వచ్చి.. సిర్సాలోని కార్యాలయానికి ఆయన మొదటిసారి వెళ్లారు. గతంలో పేరోల్ తీసుకున్నప్పుడు అతను యూపీలోని భాగ్‌పాత్‌లో ఉన్న ఆశ్రమంలో ఉండేవారు.

ఈసారి 10 రోజులు సిర్సాలో ఆ తర్వాత మిగితా రోజులన్నీ భాగ్‌పాత్‌లో ఉండనున్నట్లు తెలుస్తోంది. డేరాను విజిట్ చేయరాదు అని ఆయన ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఇద్దరు భక్తుల్ని రేప్ చేసిన కేసులో గుర్మీత్ 20 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత ఏడాది అక్టోబర్‌లో ఆయనకు 20 రోజుల పాటు పెరోల్ ఇచ్చారు. అప్పుడు హర్యానా అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ ఇవ్వగా, ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ మంజూరీ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఎలా ఇద్దాం?

మొదటిపేజీ తరువాయి వస్తోందని చెప్పారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక అందడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా చూడాలని సూచించారు. ఇసుక మాఫియాను అరికట్టాలని ఆదేశించారు. మైనర్ ఖనిజాల గనులపై వేసిన జరిమానాల వసూళ్లపై ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని కమిటీని ఆదేశించారు. సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు.

– తక్కువ ధరకే..ఇచ్చే యోచన

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇంటికి అవసరమయ్యే ఇసుక, ఇనుము, సిమెంటును లబ్ధిదారులకు తక్కువ ధరలే ఇచ్చే విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ సంస్థ ఒక ప్రతిపాదన కూడా సిద్ధం చేసింది. ఒక్కో ఇంటికి ఎంత సిమెంటు, ఇనుము, ఇసుక అవసరం అనే అంచనాలను గృహ నిర్మాణ సంస్థ అధికారులు ప్రభుత్వానికి అందజేశారు. ఈ మేరకు ఒక్కో ఇంటి నిర్మాణానికి 25 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా 4.50లక్షల ఇళ్ల నిర్మాణానికి దాదాపు 112 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని పేర్కొన్నారు. ఒక్కో ఇంటికి 9 మెట్రిక్ టన్నుల సిమెంటు చొప్పున, 40.50లక్షల మెట్రిక్ టన్నుల సిమెంటు, ఒక్కో ఇంటికి 1.5 మెట్రిక్ టన్నుల చొప్పున సుమారు 68లక్షల మెట్రిక్ టన్నుల ఇనుము కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇసుక సరఫరా విధానంపై కమిటీ నివేదిక సమర్పించిన తర్వాత ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుంది.

# అక్రమ వలసదారులపై భారత్‌తో చర్చలు

మొదటిపేజీ తరువాయి తెలియజేశారు. 'ఏది సరైన పనో' ప్రధాని నరేంద్ర మోడీ అదే చేస్తారని అన్నారు. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరుగు ప్రయాణంలో ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో వైట్ హౌస్‌ను సందర్శించే అవకాశం ఉందని కూడా ఆయన ప్రకటించారు. విడిగా ఉభయ అధినేతల మధ్య ఫోన్ కాల్ గురించిన ఒక నివేదికను వైట్ హౌస్ చదువుతూ, మోడీతో ట్రంప్ 'ఉత్పాదక' ఫోన్ కాల్ చేశారని, భారత్, యుఎస్ మధ్య 'న్యాయమైన' ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు, ప్రగాఢ సహకారం దిశగా సాగాలని ట్రంప్ కోరారని తెలియజేసింది.కాగా సోమవారం ఫ్లోరిడా రిట్రీట్‌లో హౌస్ రిపబ్లికన్లతో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికాకు 'హాని కలిగించే' దేశాలపై యుఎస్ టారిఫ్‌లు విధించగలదని చెప్పారు. ఆయన ఈ సందర్భంగా అధిక టారిఫ్ దేశాలుగా చైనా, ఇండియా, బ్రెజిల్‌లను ప్రస్తావించారు. 'మనకు నిజంగా హాని కలిగిస్తున్నారని భావించే బాహ్య దేశాలు, బాహ్య వ్యక్తులపూ మనం టారిఫ్‌లు విధించబోతున్నాం. ఇతరులు ఏమి చేస్తున్నారో చూడండి. చైనా భారీగా టారిఫ్‌లు విధిస్తుంటుంది. భారత్, బ్రెజిల్, అనేక ఇతర దేశాలు కూడా. కనుక మనం అమెరికా ఫస్ట్ అనే విధానాన్ని పాటించబోతున్నందున దానిని ఇక ఎంత మాత్రం



జరగనివ్వం' అని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా, తమ ఫోన్ కాల్‌తో ఉభయ అధినేతలు మోడీ యుఎస్ పర్యటన ప్లాన్ల గురించి కూడా చర్చించారని వైట్ హౌస్ ఆ నివేదికలో తెలియజేసింది. ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడినప్పుడు 'అక్రమ వలసదారులను తిరిగి తీసుకోవడానికి ఆయన (మోడీ) అంగీకరించారా' అని ట్రంప్‌ను ప్రశ్నించారు. 'ఆయన (మోడీ) ఏది సరైనదో అదే చేస్తారు.మేము చర్చించుకుంటున్నాం' అని ట్రంప్ తెలిపారు. 'నేను ఆయనతో సోమవారం ఉదయం సుదీర్ఘ ఫోన్ కాల్ జరిగింది. ఆయన వచ్చే నెల, బహుఛా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కు రానున్నారు. మాకు భారత్‌తో ఎంతో మంచి అనుబంధం ఉంది' అని ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో చెప్పారు. సోమవారం మోడీతో జరిపిన ఫోన్ కాల్‌పై ఒక ప్రశ్నకు అధ్యక్షుడు ఆ విధంగా సమాధానం ఇచ్చారు. ప్రధానితో ఫోన్ కాల్ వివరాల గురించి విలేకరులు ప్రశ్నించినప్పుడు 'మోడీతో ఫోన్ కాల్‌లో) ప్రతిదీ ప్రస్తావనకు వచ్చింది' అని ట్రంప్ సమాధానం ఇచ్చారు. ట్రంప్ 2.0 సమయంలో యుఎస్‌కు ప్రధాని మోడీ తొలి పర్యటన ఆ ఫోన్ కాల్‌లో ఖరారైంది. అధ్యక్షుడుగా ట్రంప్ చివరి విదేశీ పర్యటన ఆయన మొదటి హయాంలో భారత్‌లో జరిగింది.

# అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలు

మొదటిపేజీ తరువాయి కూల్చేయగా.. తిరిగి అదే స్థానంలో ఫెన్సింగ్ ఏర్పాటుచేసి తమ ప్లాట్లకు చేరుకోవడానికి వీలులేకుండా చేస్తున్నారంటూ పద్మావతీనగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సమీప గ్రామాల ప్రజలు హైడ్రాకు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు అక్కడ ఉన్న ప్రహరీతో పాటు ఫెన్సింగ్‌ను తొలగించారు. ఈ ఆక్రమణలపై ఐలాపూర్ రాజగోపాల్‌నగర్ వాసులు, బందంకొమ్ము ప్రాంతం ప్రజలు ఫిర్యాదులు చేశారు.

# ఆర్టీసీ సమ్మెపై సర్కారులో అలజడి

**తొలిఅడుగు, హైదరాబాద్ :** ఆర్టీసీ కార్మికుల సమ్మె నోటీసుతో సర్కారులో అలజడి మొదలైంది. నాలుగు పథకాలు మొదలుపెట్టి, స్థానిక ఎన్నికల నుంచి గట్టెక్కుదామనుకున్న తరుణంలో ఈ తలనొప్పి ఏమిటని హైరానా పడుతున్నది. ఇప్పటికే పథకాల అమలుకు నిధుల లేమితో కిందామీద పడుతున్న పరిస్థితుల్లో ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చడమెలా? అనే అంశంపై తర్జనభర్జన పడుతున్నది. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం ఇప్పుడున్న పరిస్థితుల్లో అసాధ్యం. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లింపు తదితర సమస్యలను పరిష్కరించడం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యేలాలేదు. 43 వేల మంది కార్మికులు సమ్మె చేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడాల్సి వస్తుంది. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళల నుంచి వ్యతిరేకత, గ్రామీణ పేదలు, చిరుద్యోగులు అష్టకష్టాలపాలయ్యే అవకాశం ఉండగా, ఈ ప్రభావం ఎన్నికల ఫలితాలపై ఉంటుందని ఆందోళనకు గురవుతున్నది. ఆర్టీసీ సమ్మెతో ప్రభుత్వ లొసుగులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం అవుతాయనే భయం ప్రభుత్వాన్ని వెంటాడుతున్నది. నాడు ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఏడాదైనా అమలు దిశగా అడుగు ముందుకు వేయలేదు. పలుసార్లు ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పష్టమైన హామీ ఇవ్వలేదు. దీంతో కార్మికుల్లో అసంతృప్తి పెరిగిపోయింది. దీనికితోడు ఆర్టీసీ ఎండీ వ్యవహార శైలి కార్మికులకు మింగుడు పడటంలేదు. సంక్రాంతికి ముందే సమ్మె నోటీసు




ఇవ్వాలని భావించినప్పటికీ, పండుగ సమయంలో సమ్మెకు వెళ్తే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని కార్మిక సంఘాలు భావించాయి. ఆర్టీసీకి లాభాలొస్తున్నాయని సీఎం, మంత్రులు పదే పదే చెప్తూనే కార్మికులకు అందాల్సిన ఏరియర్స్ ఇవ్వకపోవడంతో ఆర్టీసీ సంఘాలు సమ్మె సైరన్ మోగించాయి.

# కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం

**– మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

తొలిఅడుగు : ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల ఖాతాల్లో ఇందిరమ్మ రైతు భరోసా డబ్బులు జమచేసినందుకు కృతజ్ఞతగా మండలం అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, రైతుల తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,వ్యసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ ఉమ్మడి జిల్లా పెద్దలు మంత్రి దామోదర్ రాజనార్సింహా, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గార్ల చిత్రపటలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సబ్బండా వర్గాలకు మేలు జరుగుతుందన్నారు అంతే కాకుండా ప్రజా పాలన లో భాగంగా అమలవుతున్నటువంటి ఆరు గ్యారంటీ లు గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా అనర్హులకు బడా బాబులకు కాకుండా నిజమైన అర్హులందరికి అందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలనీ పిలుపునిచ్చారన్నారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, వికలాంగుల విభాగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి యూసఫ్,ఫిషర్మెన్ జిల్లా సెక్రటరీ గుండు వెంకట్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు నక్క రాజు, పుచ్చాకాయల వెంకట్ రెడ్డి, బర్ల స్వామి, గుడిమల్ల మల్లేశం నాయకులు భాస్కర్, మల్కా మహేందర్,కోలన్ గణేష్,వాసరి మల్లేశం,కుమార్, మంద శ్రీకాంత్, మందల తిరుపతి రెడ్డి, రాజు, మహిళా నాయకురాలు సింగిరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యను పట్టించుకోకపోతే ధర్నాలను ఉధృతం చేస్తాం

**– ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి ఎండి అజారుద్దీన్**




తొలిఅడుగు, జనగాం, జనవరి 28 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు సోమవారం 5 వ రోజు ప్రారంభించి నా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోతుకునూరి ఉపేందర్ దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలు పట్టించుకోకపోతే ఉధృతం చేస్తాం అసరుద్దీన్ డిమాండ్ ప్రజల పట్ల స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉంది. ఇట్టి విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగింది రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తాం ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల యొక్క విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల యొక్క బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలి ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణం సభ్యులు కళ్యాణం లింగం బూడిది ప్రశాంత్ –ధరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలు కూర్చున్నవారు.

గుండె శాలిని వేముల బిక్షపతి కంది పుష్ప నాగమణి స్వామి మాలోత్ వసంత ఎండి మహబూబ్ అలీ అమ్మవారివసంత నీలిమ ముమ్మాడి రమాదేవి ఎండి. నాజమా కోటయ్య పద్మ కుమారి మమత ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మత ప్రార్ధన చేయిస్తున్న "సాన్ మారియా హై స్కూల్" పై చర్యలు తీసుకోవాలి..

**– డి ఈ ఓ కి పిర్యాదు చేసిన విఎస్ఎఫ్ నాయకులు**

తొలిఅడుగు, జనగాం, జనవరి 28 : జనగామ జిల్లా కేంద్రంలో సాన్ మారియా హై స్కూల్ ప్రభుత్వ నిబంధనలు వ్యతిరేకంగా క్రైస్తవ మతానికి సంబంధించిన ప్రార్ధన చేయిస్తూ ఇతర మత విద్యార్థుల మనోభావాలు దెబ్బతిస్తున్నారని, హిందూ పండగల సెలవుల్లో హోమ్ వర్క్ పేరిట వత్తిడి గురిచేస్తూ పిల్లలను పండగలు చేసుకోకుండా చేస్తున్నారని వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వియస్ఎఫ్) ఆరోపించింది. ఇంతకు ముందు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని అప్పుడు డి ఈ ఓ గారు చొరవచూపి అటువంటి చర్యలు తీసుకోవద్దని హెచ్చరించినా సాన్ మారియా హై స్కూల్ యాజమాన్యం క్రైస్తవ మతాన్ని ప్రచారం చేసే సంస్థలా వ్యవహరిస్తున్నారని విఎస్ఎఫ్ నాయకులు కొండా కిరణ్ డి ఈ ఓ కి ఫిర్యాదు చేశారు. రాబోయే రోజుల్లో సాన్ మారియా, గుర్తింపు రద్దు అయ్యేవరకు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చించారు.. ఈ కార్యక్రమంలో బిట్ల నాగేంద్ర బాబు, పవన్, సందీప్, అజయ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నకోడూరు తహసీల్దార్‌గా హరికుమార్



తొలిఅడుగు, చిన్నకోడూరు, జనవరి 28 : నూతన తహసిల్దారుగా హరి కిరణ్ కుమార్ బాధ్యతలు చేపట్టడం జరిగింది .సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు. చిన్నకోడూరు మండల కేంద్రంలో తహసిల్దారుగా హరి కిరణ్ కుమార్ మంగళవారం రోజున బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇదివరకు ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ మహబూబ్ నగర్ కు బదిలీపై వెళ్లారు. కాగా ఆయన స్థానంలో హరికుమార్ బాధ్యతలు స్వీకరించారు.

# మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి28 :, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం, గుర్వయిగూడెం గ్రామమునందు మద్ది ఆంజనేయ స్వామి వారిఆలయం లో తెల్లవారుజామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక కలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తమలపాకులతో విశేష పూజలు జరిగాయి, స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో, దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు, భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మారుమరోగింది, భక్తులు స్వామివారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు, ఆలయ అర్చకులు అన్నప్రాసనలు, వాహన పూజలు చేయించుకున్నారు. స్వామి తమ కోరికలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు, మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల రూపేనా రూ 1,23,720/- లు సమకూరినది. సుమారు 1500 మంది భక్తులకు స్వామివారి నిత్యానం ద,



సత్రం నందు అన్నప్రాస వితరణ చేశారు స్వామివారి దర్శనంకు విచ్చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షకులు జువారి కృష్ణ, కొరగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్ వి చందన తెలిపారు.

# లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా, జనవరి 28 : కపిలేశ్వరపురం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం నెలటూరు గ్రామం లో ముఖ్య నాయకుల సమావేశం... వేమగిరి శ్రీను అదక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిబ్రవరి 7 తేదీన హైదరాబాదులో జరగబోయే లక్షడప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని %వీశ్రావా% సీనియర్ నాయకులు పీప్పర సంపత్ రావ్, సిర్రా కొండబాబు, తాతపూడి రాజేష్ శర్మ, ఉప్పలపాటి యాకోబు, వేమగిరి అబ్బాయి, పల్లివేల సత్యనారాయణ,పల్లివేల రాజు, పల్లివేల శ్రీను, కొమ్ము రత్నం రాజు,వేమగిరి గణేష్. తదితరులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఆదాయపు పన్ను తగ్గింపుపై కీలక వ్యాఖ్యలు చేసిన ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

తొలిఅడుగు డెస్క్ : బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపు పన్నును తగ్గించాలని పలువురు నిపుణులు ప్రభుత్వానికి సూచించారు. వినియోగం, డిమాండ్‌ను బలోపేతం చేసేందుకు ఇలా చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఆదాయపు పన్ను మినహాయింపుతో ప్రజలు ఎక్కువ డబ్బు ఆదా చేస్తారు. అలాగే ఎక్కువ ఖర్చు చేస్తారు. ఫిబ్రవరి 1న సమర్పించనున్న బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించిన అతిపెద్ద అంచనా. ఆర్థిక మంత్రి తమకు పన్నులో కొంత ఉపశమనం కల్పించాలని, తద్వారా తమ చేతిలో ఎక్కువ డబ్బు ఆదా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆదాయపు పన్నును తగ్గించాలని పరిశ్రమ నిపుణులు కూడా ప్రభుత్వానికి సూచించారు. వీటన్నింటి మధ్య ఆదాయపు పన్నును తగ్గించవద్దని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. బడ్జెట్‌లో ఆదాయపు పన్ను తగ్గించరాదని రఘురామ్ రాజన్ అన్నారు. బదులుగా దీర్ఘకాలిక శ్రేయస్సును ప్రోత్సహించడానికి విద్య, వైద్యం, ఉద్యోగ కల్పనలో పెట్టుబడిని పెంచాలి. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) సందర్భంగా వినియోగాన్ని పెంచేందుకు పన్ను తగ్గింపులు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయని, అయితే ప్రస్తుత ఆర్థిక పరిస్థితిలో అలాంటి చర్యలకు ఆస్కారం లేదని రాజన్ చెప్పినట్లు ఇండియా టుడే నివేదించింది.

# నారాయణ శ్రీ చైతన్య విద్యాసంస్థలకు తొత్తులుగా మారిన కూటమి ప్రభుత్వం

- కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆత్మహత్యలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు
- ఫీజుల పేరుతో విద్యార్థుల ప్రాణాలను బలి కోరుతున్న కార్పోరేట్ విద్యాసంస్థలు
- పీడీఎస్ యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 28 : పిడిఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ... రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలు విద్యార్థులపై ఫీజుల చెల్లించాలని తీవ్రమైన వేధింపులు గురిచేస్తూ ర్యాంకుల కోసం విద్యార్థులు మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ విద్యార్థుల మరణాలు కారణమైన కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పరీక్షలు దగ్గర వస్తున్న నారాయణ, చైతన్య కళాశాలలో ఫీజులు చెల్లించాలని వేధింపులు గురి చేయడం వలన విజయవాడలో చైతన్య కళాశాల క్యాంపస్ వాసలైట్, అనంతపురం నారాయణ కాలేజ్ లో కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని తరగతి గది ముందు నిలబెట్టడంతో విద్యార్థి మనస్థాపానికి గురై అక్కడే మూడంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విద్యాసంస్థల తొత్తులుగా మారి ఫీజులు దోపిడీ కారణం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. గతంలో ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు చనిపోతున్నారని ఆనాడు అన్నారు. నేడు విద్యార్థులు చనిపోతున్న ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. పిడిఎస్ యు నగర అధ్యక్షుడు కార్యదర్శులు ఎం యశ్వంత్, సంఘ సునీల్ కుమార్ మాట్లాడుతూ ... ఆత్మహత్యలపై గతంలో టిడిపి ప్రభుత్వం ప్రొఫెసర్ నీరద రెడ్డి కమిషన్ వేసింది. కానీ సిఫార్సులను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు.

ఇంటర్మీడియట్ విద్యా మండలి కమిషన్ స్పందించి నారాయణ, చైతన్య విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఘటనలకు కారణమైన విద్యాసంస్థలను సీజ్ చేయాలని, యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల వత్తులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేను పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు




పిడిఎస్యు నగర ఉపాధ్యక్షులు వైశాంతి కిరణ్, ఏ .తేజ, నగర కమిటీ సభ్యులు ఎస్కే హర్షద్, స్థానిక ఎస్ పి డి పి టి గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కళాశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను పిల్లలకు వివరించాలి.

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 28 : మండపేట మండపేట వేగుళ్ళ సూర్యారావు ఉన్నత పాఠశాల లో బిజెపి నాయకులు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ బీజేపీ కన్వీనర్ మద్దుల సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను వివరించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను తెలిపారు. అంబేద్కర్, భారతమాత చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగం కి సంబంధించి ప్రచార కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులు ఇంటింటికి తీసుకుళ్లే కార్యక్రమం సంవిధాన్ గౌరవ్



అభియాన్ అని సుబ్బారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన తీరును సైతం ఇందులో భాగంగా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కన్వీనర్ మద్దుల సుబ్బారావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి రావూరి బాబురావు, పట్టణ ఉపాధ్యక్షులు సందక వీర వెంకట సత్యనారాయణ , ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ కు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, జనవరి 28 : కొత్తపేట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు.అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్ సందర్భంగా నిర్వహించిన మానవహారంలో సత్యానందరావు పాల్గొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.నేడు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారులు వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వాములు అవుతున్నారని వారితో పాటు ప్రజలంతా ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సత్యానందరావు పిలుపునిచ్చారు.

12 నెలలకు సంబంధించి జనవరి నెలలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ కార్యక్రమం నేడు నిర్వహించుకుంటున్నారు.అలాగే ఫిబ్రవరి నెలలో మూడవ శనివారం నాడు సోర్సు-రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్ తోను, మే లో నీరు-మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ %ఀ% కమ్యునిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే మనందరి సమష్టి కృషితో స్వచ్ఛ కొత్తపేట కోసం అందరూ నడుం బిగించాలని కోరారు.స్వచ్ఛ కొత్తపేట లక్ష్యం కోసం చేపట్టాల్సిన పనులు,చర్యలు కోసం కృషి చేస్తానని




ఇందుకోసం అందరూ మద్దతు తెలపాలని సత్యానందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్, కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ కారు, బైక్‌కు ఇన్సూరెన్స్ లేదా?



తొలి అడుగు : భారతదేశంలోని అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి అయింది. ఇందులో ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయి. మీకు కారు లేదా బైక్-స్కూటర్ ఉన్నా వాటికి బీమా చేయడం ముఖ్యం. ఇప్పుడు భారతీయ రోడ్లపై థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధం. వాహనాల విషయంలో నిబంధనలు రోజురోజుకు మారిపోతున్నాయి. మారిన రూల్స్‌ను ముందుస్తగా గమనిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కొత్త నిబంధనల ప్రకారం, మీ వాహనానికి బీమా అనేది తప్పనిసరిగ్గా ఉండాల్సిందే. లేకుంటే మీరు మీ వాహనానికి చెల్లుబాటు అయ్యే థర్డ్-పార్టీ బీమా లేకుండా ఇంధనం (పెట్రోల్ లేదా డీజిల్) కొనుగోలు చేయలేరు. ఇంధనం కోసం మాత్రమే కాదండోయ్.. మీరు ఫీూరుఖ్ప్ర కోసం ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లు కూడా చూపించవలసి ఉంటుంది. అంటే మీరు మీ వాహనంలో చెల్లుబాటు అయ్యే థర్డ్-పార్టీ బీమా పాలసీని కలిగి ఉంటే, అది కూడా ఫాస్ట్‌ట్యాగ్‌కి లింక్ చేయాల్సి ఉంటుంది. మీకు థర్డ్-పార్టీ ఇన్సూరెన్స్ ప్రూఫ్ ఉంటే మాత్రమే, మీరు మీ వాహనంలో పెట్రోల్, డీజిల్‌ను వేసుకోవచ్చు. దీంతో ఇతర ప్రయోజనాలను కూడా పొందవచ్చు. లేకుంటే ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఇన్సూరెన్స్ లేకుండా రోడ్లపై డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఇంధనం కొనుగోలు చేయడానికి, ఫాస్ట్‌ట్యాగ్, పొల్యూషన్, లైసెన్స్ సర్టిఫికేట్‌లను పొందడానికి వాహనాలకు బీమా రుజువును చూపించడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. భారతదేశంలోని అన్ని వాహనాలకు థర్డ్ పార్టీ బీమా తప్పనిసరి అయింది. ఇందులో ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు ఉన్నాయి. మీకు కారు లేదా బైక్-స్కూటర్ ఉన్నా వాటికి బీమా చేయడం ముఖ్యం. ఇప్పుడు భారతీయ రోడ్లపై థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టవిరుద్ధం. దీని కోసం మీరు జరిమానా కూడా చెల్లించవలసి ఉంటుంది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ మీ వాహనం వల్ల థర్డ్ పార్టీలకు కలిగే నష్టం నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. మీరు ప్రమాదంలో చిక్కుకున్నట్లయితే, మీ థర్డ్ పార్టీ బీమా నష్టాన్ని కవర్ చేస్తుంది.

# సంపాదకీయం

దక్షిణ భారతదేశంలో సుప్రీం బెంచ్ అవసరమే!

భారత దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు, దేశంలో మూడంచెల న్యాయ వ్యవస్థ మనకి ఉంది, అందులో జిల్లా కోర్టులు, హైకోర్టులు, సుప్రీంకోర్టు, జిల్లా స్థాయిలో న్యాయం దొరకకపోతే, రాష్ట్ర హైకోర్టుకు అప్పీల్‌కు వెళ్ళవచ్చు, హైకోర్ట్‌లో న్యాయం దొరకపోతే అంతిమ న్యాయ స్థానం అయిన సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వెళ్ళవచ్చు, ఇలా మూడు రకాలుగా మన దేశంలో న్యాయ వ్యవస్థ పని చేస్తుంది, అయితే సుప్రీం కోర్టుకు వెళ్ళాల్సి వస్తె ఢిల్లీకి వెళ్ళవలసి ఉంటుంది. అయితే ఎంతో మంది దక్షిణ భారతదేశ ప్రజలు సుప్రీం వెళ్ళాలంటే చాలా వ్యయ ప్రయాసలుతో కూడుకున్న పనిగా ఉంది ఆని చెప్పాలి. దేశ వ్యాప్తంగా జూనియర్ సివిల్ కోర్టు స్థాయి నుండి సుప్రీం కోర్టు వరకు ఏటా ఏటా పెండింగ్ కేసులు పెరిగిపోతున్నాయి, గత ఏడాదికి ఐదు కోట్లకు పైన కేసులు పెండింగ్ లోనే ఉన్నాయి, అందులో ముప్ఫ ఏళ్లకు పైబడిన కేసులు హై కోర్టు మరియు జిల్లా స్థాయిలో లక్షన్నర పైనే ఉన్నాయి, ఇందులో భూమి, ప్రాపర్టీ సంబంధిత కేసులు 66 శాతం మేర ఎక్కువగా ఉన్నాయి,ఒక్క సుప్రీం కోర్టు లోనే 80 వెలకు పైనే పెండింగ్‌లో ఉన్నాయి, గత నాలుగేళ్లలో 14 వేలకు పైగా పెరిగాయి, ఇందులో ఎక్కువ శాతం సివిల్ నమోదు అవుతున్నాయి, దీనికి ప్రధాన కారణంగా జడ్జీల కొరత ఎక్కువగా కనిపిస్తుంది, ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ కక్షి దారులు తిరుగుతూనే ఉన్నారు. వాస్తవానికి సుప్రీం కోర్టులో కేసు వేయాలని ఎంతో మంది కక్షిదారులకు ఉంటుంది, కానీ సుప్రీం కోర్టు ఉన్నది మాత్రం ఢిల్లీలో, అయితే దక్షిణ భారతదేశ ప్రజలు ఢిల్లీకి వెళ్లి అక్కడ ఉన్న వకీల్ పట్టుకొని కేసులు వెయ్యాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని చెప్పాలి, ఎందుకంటే ఉదాహరణకు తమిళనాడు ప్రజలు వెళ్ళాలంటే తమిళనాడు నుండి, డిల్లీకి 2428 కిలోమీటర్లు ఉంది, అంటే దాదాపు ప్రయాణం విమానంలో వెళ్లిన ఖర్చు అధికంగా వస్తుంది, ఒకవేళ ట్రయిన్‌లో వెళ్లిన మూడు నుండి నాలుగు దినాలు కనీసం పడుతుంది, వెళ్లి అక్కడ ఉన్న న్యాయవాదులను సంప్రదించి అక్కడ ఉండి, అక్కడ వాతావరణం పడకపోవడం మరియు, మళ్ళీ వాయిదలకు తిరగాలంటే పుణ్య కాలం కాస్త పూర్తి అయిపోతుంది, కాబట్టి అదే తంతు దక్షిణ భారతదేశంలో ఉన్న రాష్ట్రాలకు తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, అదే విధంగా పడమర దిక్కున ఉన్న రాష్ట్రాలకు సైతం చాలా కష్టమైన పనే అని చెప్పుకోవచ్చు, అటు ఈశాన్య రాష్ట్రాల్లో కూడా సుప్రీం కోర్టుకు వెళ్ళాలంటే వాళ్లకు వ్యయా ప్రయాసలతో కూడుకున్న వ్యవహారం అని చెప్పవచ్చు. సుప్రీం కోర్టు మరొక బెంచ్‌ను దక్షిణాన పెడితే దక్షిణ భారతదేశ ప్రజలుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని చెప్పొచ్చు, అందులో హైదరాబాద్ కేంద్రంగా పెడితే దక్షిణాన ఉన్న కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, రాష్ట్రాల్లో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఉంటారు కాబట్టి స్థానిక చట్టాలకు అవలలోకం చేసుకొని వెను వెంటనే తీర్పులు చెప్పే అవకాశం మెండుగా ఉంటాయి, గతంలో 2009లో 229వ 'లా కమిషను రిపోర్ట్' కూడా రీజినల్ సుప్రీం కోర్టు బెంచ్ లు పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, అందులో హైదరాబాద్, కొలకత్తా, ముంబాయి, చెన్నై, లాంటి ప్రాంతాల్లో, రాజ్యంగేతర వంటి కేసులు వినడానికి పెట్టొచ్చు అని ప్రతిపాదనలు చేసింది, కాబట్టి సౌత్ లో బెంచ్ పెడితే సుప్రీం కోర్టులో ఉన్న కేసులు అన్నీ ఆయా బెంచ్ లకు వెళ్లి తీర్పులు వెంటనే రావటానికి ఆస్కారం ఉంటుంది, అదేవిధంగా స్థానికంగా ఎంతో మంది సుప్రీం కోర్టు వెళ్ళడానికి వీలు కలుగుతుంది, కాబట్టి దక్షిణ భారతదేశంలో మరో బెంచ్ పెట్టాలని కోరుకుందాం.

# ఐఫోన్ 15పై రూ. 19 వేల తగ్గింపు!



తొలిఅడుగు డెస్క్ : ఐఫోన్.. ప్రపంచ వ్యాప్తంగా ఈ ఫోన్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ప్రతి ఏడాది ఒక మోడల్‌ను విడుదల చేస్తుంటుంది కంపెనీ. గత ఏడాది ఐఫోన్ 16ను మార్కెట్లో విడుదల చేసింది. అయితే ఐఫోన్ 15పై ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. కేవలం తక్కువ ధరల్లోనే ఈ ఫోన్ కొనుగోలు చేయవచ్చు. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లలో చాలా కాలంగా ఆఫర్లు కొనసాగుతుంటాయి. ఇందులో చాలా ఆపిల్ ఉత్పత్తులు తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయి. అయితే, ప్రస్తుతం ఈ రెండు ప్లాట్‌ఫారమ్‌ల కంటే మెరుగైన డీల్స్ ్ఝువ్ఎ మాల్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం ఞూష్ట్రశీఅవ15 ఇక్కడ అతి తక్కువ ధరకు అందుబాటులో ఉంది. దాదాపు రూ.80 వేలకు లాంచ్ అయిన ఐఫోన్ 15 ప్రస్తుతం ఎలాంటి ఆఫర్ లేకుండా రూ.38,940కే అందుబాటులో ఉంది. దీనితో పాటు, అమెజాన్ ఫోన్లపై కూడా గొప్ప ఆఫర్లను అందిస్తోంది. ప్రస్తుతం ఞూష్ట్రశీఅవ 15్ఝువ్ఎ మాల్‌లో కేవలం 38,940 రూపాయలకు తగ్గింపుతో అందుబాటులో ఉంది. ఈ ఫోన్ ఏ బ్యాంక్ ఆఫర్ లేదా ఎక్స్ఛేంజ్ ఆఫర్ అందుబాటులో లేనప్పటికీ, అమెజాన్ ఐఫోన్ 15ని రూ. 19,901 భారీ తగ్గింపుతో కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తోంది. అదనంగా కొనుగోలుదారులు అదనపు క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను పొందవచ్చు. ధర మరింత తగ్గుతుంది. అమెజాన్ ఐఫోన్ 15 ధరను రూ. 79,900 నుండి రూ. 59,999కి తగ్గించింది. ఇది రూ. 19,901 భారీ తగ్గింపును ఇచ్చింది. కానీ౼ూఝుఓశీఅ్ఝువ ×జ×జ× క్రెడిట్ కార్డ్ వినియోగదారులు తమ కొనుగోళ్లపై 5% అదనపు క్యాష్‌బ్యాక్‌ని పొందవచ్చు. ఇ-కామర్స్ దిగ్గజం ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను కూడా అందిస్తోంది. ఇక్కడ వినియోగదారులు తమ పాత స్మార్ట్‌ఫోన్‌లను మార్పిడి చేసుకోవచ్చు. ఫోన్ స్థితి, మోడల్‌ను బట్టి రూ. 45,200 వరకు తగ్గింపును పొందవచ్చు. ఈ డీల్ ఐఫోన్ 15ని గతంలో కంటే మరింత సరసమైనదిగా చేస్తుంది.

# బంగారం ధర లక్షమార్క్ దాటనుందా?




తొలిఅడుగు డెస్క్ : బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతూ ఉంటాయి.. ఒక్కోసారి ధరలు తగ్గితే మరికొన్ని సార్లు పెరుగుతుంటాయి.. అయితే.. గత కొంత కాలం నుంచి బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ప్రస్తుతానికి బంగారం ధర 82వేలు దాటేసింది. మున్ముందు లక్షమార్క్‌ను దాటే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పసిడి కొనడం ఇక కలేనా? అసలు గోల్డ్ రేట్లు అమాంతం పెరగడానికి కారణాలేంటి? స్థిరంగా ఉన్న బంగారం ధర ఒక్కసారిగా పెరిగిపోయింది. అయితే పసిడి ధర పెరగడానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక పసిడి ధర తగ్గుతుందని అందరు భావించారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. ట్రంప్ రాగానే పాలసీలు మార్చడంతో గ్లోబల్ ఇన్వెస్టర్లలో గందరగోళం నెలకొంది. స్టాక్‌మార్కెట్‌లో తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. ఆ మొత్తాన్ని బంగారం కొనుగోళ్ల వైపు మళ్లిస్తున్నారు. ఆర్బీఐతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు విపరీతంగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఇది కూడా బంగారం ధరలు పెరగడానికి కారణంగా కనిపిస్తున్నాయి. యుద్ధ భయాలు కూడా గోల్డ్ రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. చాలామంది స్టాక్‌మార్కెట్‌లు అంత సేఫ్ కాదన్న అంచనాతో ఉన్నారు. దీంతో బంగారంపైనే భారీగా ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫైనల్‌గా పసిడి ధర ఆల్ టైమ్ రికార్డ్ వైపుగా దూసుకెళ్తోంది. అతి త్వరలో లక్ష రూపాయల మార్క్‌ను టచ్ చేయడం ఖాయమన్న అంచనాలు ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశీయ గోల్డ్ రేట్లు ఇంకా పెరుగుతాయా? బడ్జెట్లో ఎలాంటి నిర్ణయాలు ఉండే అవకాశం ఉంది? ఫిబ్రవరి 1 తర్వాత బంగారం పయనం ఎటు అన్న చర్చ జోరందుకుంది. బంగారం ధరలు కట్టడి చేసేందుకు ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో కీలక నిర్ణయాలు తీసుకోవాలని సగటు పసడి ప్రియులు కోరుతున్నారు. గతేడాది జులైలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బంగారం దిగుమతులపై కస్టమ్స్ డ్యూటీని 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. దీంతో గోల్డ్ రేట్లు ఒక్కసారిగా దిగి వచ్చాయి. మళ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టే సమయం వచ్చేసింది. ఈ క్రమంలో మరోసారి సుంకాలు తగ్గించి బంగారం ధరల పెరుగుదలను కట్టడి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు. జులై, 2024లో బంగారం దిగుమతులపై సుంకాలు తగ్గిచడంతో ఆ తర్వాతి నెల ఆగస్టు 2024లో బంగారం దిగుమతులు 104 శాతం పెరిగాయి. బంగారం రేట్లు పెరిగేందుకు కస్టమ్స్ డ్యూటీ పెంచడం ఒక్కటే కారణం కాదని నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్‌లో ప్రభుత్వం సుంకాలు పెంచకపోయినా దేశీయంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

# స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ప్రారంభం



తొలిఅడుగు డెస్క్ : దేశీయ బెంచ్ మార్క్ సూచీలు వారం తొలిరోజు సోమవారం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ బాధ్యతలను స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఈనెల 28, 29 తేదీల్లో ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ (ఎఫ్ఓఎంసీ) సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సదస్సులో ట్రంప్ తీసుకోనున్న నిర్ణయాలు కీలకంకానున్న వేళ .. మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈరోజు ఉదయం 9 గంటల 30 నిముషాల సమయంలో సెన్సెక్స్ 383.01 పాయింట్లు నష్టం 75,807 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 116.1 పాయింట్లు వద్ద తగ్గి 22,976 వద్ద ఊగిసలాడుతోంది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 86.44 వద్ద ఉంది. బ్రిటానియా, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, ఎన్‌టీపీసీ షేర్లు నష్టాలతో రోజును ప్రారంభించాయి. కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలు ఆశించిన మేర ఉండకపోవచ్చన్న భావనలతో కార్పొరేట్ సంస్థలు ఆర్థిక ఫలితాల్లో అంతగా రాణించకపోవడమూ ఈ నష్టాలకు కారణంగా తెలుస్తోంది.



# ఉదయాన్నే ఈ వాటర్ తాగండి..!



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఓక్రా వాటర్ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్ కె, కాల్షియం సమృద్ధిగా ఉండే ఓక్రా వాటర్ బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది. ఓక్రా వాటర్ తాగడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ చర్మానికి కూడా మేలు చేస్తుంది. లేడీఫింగర్స్.. అదే బెండకాయ.. చాలా మందికి ఇష్టమైన కూరగాయ. అంతేకాదు.. బెండకాయలో విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు మొదలైనవి సమృద్ధిగా ఉంటాయి. అయితే, బెండకాయను కూరగా, ఫ్రైగా మాత్రమే కాదు.. బెండకాయ నీటిని తయారు చేసి కూడా తీసుకుంటారు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నీటిని తాగడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. లేడీఫింగర్‌లో ఉండే ఫైబర్ దీనికి సహాయపడుతుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగిన లేడీఫింగర్ వాటర్ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. దీంతో వేగంగా బరువు తగ్గుతారు. బెండకాయ నీటిలో లభించే విటమిన్లు,ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. విటమిన్ ఎ, సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

ఫైబర్ అధికంగా ఉండే ఓక్రా వాటర్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. బెండకాయలో సల్యూబుల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ ఆకర్షణను తగ్గించి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. బెండకాయ నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. బెండకాయలో ఉండే రసాయనం పొట్టలోని ఆమ్లాలను తటస్థం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా గ్యాస్, అజీర్ణం, కడుపు సమస్యలను నివారించవచ్చు. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఓక్రా వాటర్ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్ కె, కాల్షియం సమృద్ధిగా ఉండే ఓక్రా వాటర్ బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది. ఓక్రా వాటర్ తాగడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ చర్మానికి కూడా మేలు చేస్తుంది.

# పెట్రోలియం జెల్లీతో లాభాలున్నాయా..?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** పెట్రోలియం జెల్లీ అనేది చలికాలంలో చాలా ఉపయోగకరమైన మాయిశ్చరైజర్. ఇది చర్మంలో తేమను నిలిపేందుకు సహాయపడుతుంది. చర్మ సమస్యలను తగ్గిస్తుంది. పెట్రోలియం జెల్లీ మేకప్ రిమూవర్‌గా కూడా ఉపయోగపడుతుంది. పాదాల పగుళ్లు, స్కిన్ దురద వంటి సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం. పెట్రోలియం జెల్లీ అనేది చలికాలంలో ఎక్కువగా వాడే సాధారణ మాయిశ్చరైజర్ అని అందరికీ తెలుసు. కానీ దీంతో ఇంకెన్నో ఉపయోగాలు కూడా ఉన్నాయి. పెట్రోలియం జెల్లీని చర్మ సంబంధిత సమస్యలు, పగిలిన పెదాలు, ఎగ్జిమా వంటి పరిస్థితులకు ఉపయోగిస్తాం. పెట్రోలియం జెల్లీని ఖనిజ నూనెలు, మైనపు మిశ్రమాలతో తయారు చేస్తారు. ఇది చర్మంలో తేమను నిలిపేందుకు సహాయపడుతుంది. స్కిన్‌పై పెట్రోలియం జెల్లీ రాస్తే చర్మం మాయిశ్చరైజ్ అవుతుంది. దీంతో చర్మ సమస్యలు తగ్గుతాయి. ఎగ్జిమా వంటి ఇర్రిటేషన్ కూడా తగ్గుతుంది. ఈ పెట్రోలియం జెల్లీ మేకప్ రిమూవ్ చేయడానికి చాలా ఉపయోగకరమైనది. మేకప్‌ను తొలగించేందుకు పెట్రోలియం జెల్లీ మరింత సమర్థవంతంగా పనిచేస్తుంది. కాటన్ ప్యాడ్‌తో పెట్రోలియం జెల్లీను అప్లై చేసి మేకప్‌ను సులభంగా తొలగించవచ్చు. పాదాల పగుళ్లు, స్కిన్ దురద వంటి సమస్యలకు కూడా పెట్రోలియం జెల్లీ చాలా సహాయపడుతుంది. ఎప్పటికప్పుడు పాదాలపై దీన్ని రాసి, రాత్రంతా పెట్టుకుంటే పగుల్లు తగ్గుతాయి. అలాగే మంటలతో బాధపడుతున్న ప్రాంతాల్లో కూడా దీనిని రాసి నొప్పి తగ్గించుకోవచ్చు. జుట్టు చిట్లిపోతున్నవారికి పెట్రోలియం జెల్లీ జుట్టు చివరలపై అప్లై చేయడం వల్ల చిట్లడం తగ్గుతుంది. దీని వలన జుట్టు పెరుగుతుంది. అలాగే పెట్రోలియం జెల్లీని తల మీద అప్లై చేసి అరగంట తర్వాత శాంపూలతో తలస్నానం చేస్తే.. తలలో పేలు, దురద తగ్గిపోతాయి.చిన్నపిల్లల దగ్గర డైపర్ రాషెస్ కారణంగా చర్మ సమస్యలు వచ్చి ఉండవచ్చు. ఇలాంటి సందర్భాల్లో పెట్రోలియం జెల్లీ చాలా సహాయపడుతుంది. దీన్ని రెగ్యులర్‌గా వాడితే చర్మ సమస్యలు తగ్గుతాయి. స్కిన్ డ్రైగా మారిన వారికి పెట్రోలియం జెల్లీ చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి ఒక గొప్ప పరిష్కారం. చలికాలంలో ఈ జెల్లీ వాడడం వల్ల చర్మం పొడిగా మారదు. ఇది ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యలకు కూడా నివారకారిగా పనిచేస్తుంది. పెట్రోలియం జెల్లీ అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. దీన్ని వివిధ చర్మ సమస్యల కోసం ఉపయోగించి మీరు మంచి ఫలితాలు పొందవచ్చు.

# బరువు తగ్గాలంటే ఎప్పుడు నడవాలి?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** మీరు వెంటనే నడక ప్రారంభించాలని దీని అర్థం కాదు. ఆహారం తిన్న తర్వాత 5–10 నిమిషాలు నడవాలి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది మరియు జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా ఎసిడిటీ కూడా తగ్గుతుంది. ఏదైనా చిన్న ఆరోగ్య సమస్యకు ఆసుపత్రికి వెళితే డాక్టర్ ముందుగా అడిగేది మీకు వాకింగ్ అలవాటు ఉందా? కాకపోతే నడవమని సలహా ఇస్తున్నారు. నడక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, వాకింగ్‌తో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. మీరు ఎంత ఎక్కువ నడిస్తే అంత మంచిది. ఏ సమయంలో నడక మరింత ప్రయోజనకరంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం. బరువు తగ్గడానికి నడక: సాధారణంగా బరువు తగ్గడానికి చాలా మంది వాకింగ్ చేస్తుంటారు. కానీ, నడక వల్ల ఇవే కాదు మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. నడవడం వల్ల శరీరంలోని అదనపు కొవ్వు తగ్గుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. శరీరంలోని టాక్సిన్స్ చెమట రూపంలో బయటకు వస్తాయి. ఖాళీ కడుపుతో నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు: ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నడవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. శక్తి స్థాయిలను పెంచుతుంది. బరువును తగ్గిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది. ఉదయాన్నే సూర్యకాంతిలో నడవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్ డి కూడా అందుతుంది. తిన్న తర్వాత నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు: భోజనం చేసిన తర్వాత 100 అడుగులు నడవాలని పెద్దలు చెబుతుంటారు. మీరు వెంటనే నడక ప్రారంభించాలని దీని అర్థం కాదు. ఆహారం తిన్న తర్వాత 5–10 నిమిషాలు నడవాలి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా ఎసిడిటీ కూడా తగ్గుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో నడవడం లేదా ఆహారం తీసుకున్న తర్వాత నడవడం? రెండు ఆరోగ్యానికి మంచిది అంటున్నారు వైద్యులు చెబుతున్నారు. తెలిపారు. ఉదయం నడక శరీరానికి అవసరమైన విటమిన్లు మరియు శక్తిని అందిస్తుంది, అయితే ఆహారం తిన్న తర్వాత నడవడం వల్ల శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించవచ్చు. ఖాళీ కడుపుతో నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు: ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నడవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది, శక్తి స్థాయిలను పెంచుతుంది, బరువును తగ్గిస్తుంది మరియు కొవ్వును తగ్గిస్తుంది. ఉదయాన్నే సూర్యకాంతిలో నడవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్ డి కూడా అందుతుంది. తిన్న తర్వాత నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు: భోజనం చేసిన తర్వాత 100 అడుగులు నడవాలని పెద్దలు చెబుతుంటారు. మీరు వెంటనే నడక ప్రారంభించాలని దీని అర్థం కాదు. ఆహారం తిన్న తర్వాత 5–10 నిమిషాలు నడవాలి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది మరియు జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది మరియు మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. అంతేకాకుండా ఎసిడిటీ కూడా తగ్గుతుంది. ఏ సమయంలో వాకింగ్ చేయటం మంచిది: ఉదయం ఖాళీ కడుపుతో నడవడం లేదా ఆహారం తీసుకున్న తర్వాత నడవడం? రెండు ఆరోగ్యానికి మంచివే అంటున్నారు వైద్యులు. ఉదయం వాకింగ్ శరీరానికి అవసరమైన విటమిన్లు, శక్తిని అందిస్తుంది. అయితే ఆహారం తిన్న తర్వాత నడవడం వల్ల శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించవచ్చు.

# బీట్ రూట్ కొవ్వును కరిగిస్తుందా?



**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఈ మధ్య కాలంలో చాలా మంది బాధ పడే సమస్యల్లో కొలెస్ట్రాల్ కూడా ఒకటి. కొలెస్ట్రాల్ కారణంగా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఎటాక్ చేస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు ఎక్కువ అవుతాయి. బీట్ రూట్‌ని తరచూ ఇలా తీసుకుంటే కొలెస్ట్రాల్ అనేది కంట్రోల్ అవుతుంది. బీట్ రూట్ ఆరోగ్యానికి ఎంత మంచిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతిరోజూ ఒక కప్పు అయినా బీట్ రూట్ తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతారు. బీట్ రూట్‌తో రక్త హీనత, డయాబెటీస్, రక్త పోటు, చర్మ సమస్యలు, జుట్టు సమస్యలు, క్యాన్సర్ వంటి సమస్యలను కంట్రోల్ చేయవచ్చు. ప్రస్తుతం ఇప్పుడున్న బిజీ లైఫ్ కారణంగా చాలా మంది హై కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. ఒకే దగ్గర ఎక్కువ సేపు కూర్చొని పని చేయడం వల్ల ఈ సమస్య వస్తుంది. కొలెస్ట్రాల్ కారణంగా డయాబెటీస్, గుండె జబ్బులు వంటి ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. బీట్‌రూట్‌తో కొలెస్ట్రాల్ సమస్యను కంట్రోల్ చేయవచ్చు. బీట్ రూట్‌ని ప్రతిరోజూ ఇలా తీసుకుంటే.. కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. బీట్ రూట్‌ని సలాడ్ రూపంలో తీసుకుంటే.. కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా తగ్గుతాయి. బీట్ రూట్‌ని జ్యూస్ రూపంలో కూడా తీసుకోవచ్చు. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి అనేది తగ్గుతుంది. రుచి కోసం ఇందులో నిమ్మరసం, పెప్పర్ పొడి, ఉప్పు వంటివి కలిపి తాగవచ్చు. పల్చగా తాగితే శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ లెవల్స్ ఈజీగా తగ్గుతాయి. బీట్ రూట్ రైతా, బీట్ రూట్ దోశలు, ఇడ్లీలు, కర్రీ, ఫ్రై వంటి వంటలు కూడా తయారు చేసుకుని తిన్నా.. శరీరంలో ఉండే కొలెస్ట్రాల్ లెవల్స్ అనేవి బాగా కంట్రోల్ అవుతాయి. శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

# ఓటీటీలోకి 'సంక్రాంతికి వస్తున్నాం'



తొలిఅడుగు, సినిమా : సంక్రాంతి బ్లాక్ బస్టర్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం' ఓటీటీలోకి వచ్చేసేందుకు సిద్ధమైంది. 2025 సంక్రాంతి బరిలో అసలైన బ్లాక్ బస్టర్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ నిలిచింది. సంక్రాంతి బరిలో ఫ్యామిలీ ఎంటర్టైనర్ కు ప్రేక్షకులు బ్రహ్మ రధం పడతారని మరోసారి రుజువైంది. వెంకటేష్ హీరోగా, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా తెరకెక్కిన ఈ మూవీలో నరేష్, సాయికుమార్, మురళీగౌడ్, వీటీవీ గణేష్, ఉపేంద్ర లిమాయే తదితరులు ప్రధాన పాత్రలు పోషించగా, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. కేవలం రెండు వారాల్లో దాదాపు రూ.230 కోట్లు రాబట్టి అసైన్ విక్టరీ అందుకుంది. ప్రస్తుతం థియేటర్స్ లలో ఇంకా హౌస్ ఫుల్ కలెక్షన్ల తో రాణిస్తున్న ఈ మూవీ ఓటిటి లోకి వచ్చేందుకు సిద్దమైనట్లు తెలుస్తుంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను జీ 5 సొంతం చేసుకుంది. అయితే ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం జీ 5 ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాన్ని ఫిబ్రవరి ప్రథమార్థంలో స్ట్రీమింగ్ చేయాల్సి వస్తుంది. ఇంకా థియేటర్‌కు జనాలు వస్తుండటంతో ఓటీటీ విడుదల తేదీలో మార్పు చేయమని నిర్మాతలు ఓటీటీ సంస్థను రిక్వెస్ట్ చేస్తున్నారట. దీనికి సంబంధించిన చర్చలు కూడా జరుగుతున్నాయి. అయితే జీ 5 మాత్రం అందుకు ఒప్పుకోవడం లేదట. ముందుగా అనుకున్న ఒప్పందం ప్రకారమే స్ట్రీమింగ్ చేస్తామని చెప్పడంతో నిర్మాత 'దిల్'రాజు, ఎలాగైనా ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని

# గందరగోళంలో పవన్ ఫ్యాన్స్..!




తొలిఅడుగు, సినిమా : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమా మార్చి 28 విడుదలకు సిద్ధమవుతుందని నిర్మాతలు ముందుగా ప్రకటించారు. కానీ, చిత్రీకరణ పూర్తయి ఆ రోజున విడుదల చేయడం కష్టమని విశ్వసనీయ వర్గాల ద్వారా వార్తలు వస్తుండడంతో సినిమా ఇండస్ట్రీలో కొత్త చర్చలకు తావిచ్చింది. పవన్ కళ్యాణ్ అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంపై తాజాగా వచ్చిన ప్రచారం మరింత ఆందోళన కలిగించింది. నిర్మాతలు ఎటువంటి అధికారిక వాయిదా ప్రకటన చేయనప్పటికీ, చిత్ర ప్రమోషన్లు తక్కువగా ఉండడం, ఇతర పెద్ద ప్రాజెక్టులు ఇదే తేదీకి విడుదలకు సిద్ధం కావడం సందేహాలకు కారణమవుతోంది. తాజాగా బాబీ డియోల్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ఔరంగజేబ్ పాత్ర పోస్టర్‌లో హరిహర వీరమల్లుకి మార్చి 28 తేదీని కన్ఫర్మ్ చేస్తూ చూపించారు. ఇది వాయిదా తీసే ప్రసక్తి లేదని సూచిస్తున్నట్టే కనిపిస్తోంది. కానీ, ఈ డేట్‌ను మరో పెద్ద ప్రొడక్షన్ సంస్థలు కూడా లాక్ చేయడం అభిమానులను గందరగోళంలోకి నెట్టింది. చిత్రం ప్రస్తుతం చివరి దశలో ఉంది. చిత్రీకరణ ముగించేందుకు పవన్ కళ్యాణ్ మరికొద్ది రోజులు డేట్లు ఇస్తే సరిపోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మంగళగిరి ప్రాంతంలో ప్రత్యేకంగా నిర్మించిన సెట్లలో షూటింగ్ జరుగుతోంది. కానీ, పవన్ కళ్యాణ్ రాజకీయ కార్యక్రమాలతో బిజీగా ఉండడం వల్ల డేట్లు సర్దుబాటు చేయడం ప్రధాన సవాలుగా మారింది. పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు తర్వాత ఓజి చిత్రంపై దృష్టి సారించాల్సి ఉంది. ఆ తర్వాత ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఉంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసిన తరువాత ఎక్కువ సమయాన్ని రాజకీయాల్లో గడపాలని ఆయన నిర్ణయించుకున్నట్టు సమాచారం. హరిహర వీరమల్లుకు సంబంధించిన అసలు పరిస్థితిపై క్లారిటీ కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఇదే సమయంలో ప్రమోషన్‌లో స్పీడ్ పెంచి అనుమానాలను తొలగించడం నిర్మాతల బాధ్యతగా మారింది. సినిమా మార్చి 28నే విడుదల అవుతుందా, లేదా అనే విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అలా ఎవరూ చెప్పలేదంటూ..



తొలిఅడుగు, సినిమా : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్ లో తెరకెక్కిన సినిమా గేమ్ ఛేంజర్. బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, తెలుగమ్మాయి అంజలి హీరోయిన్స్ గా నటించారు. తమిళ నటుడు ఎస్ జే సూర్య ప్రతినాయకుడి పాత్రలో ఆకట్టుకున్నాడు. వీరితో పాటు శ్రీకాంత్, సునీల్, రాజీవ్ కనకాల, జయరాం తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. దిల్ రాజు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించారు. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 10న గేమ్ ఛేంజర్ సినిమా రిలీజైంది. మొదటి రోజే రూ.180 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులు కొల్లగొట్టింది. అయితే లాంగ్ రన్ లో మాత్రం ఈ సినిమా పెద్దగా వసూళ్లు రాబట్టుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో గేమ్ ఛేంజర్ రిజల్ట్ పై అంజలి స్పందించింది. ఈ మూవీలో పార్వతిగా అద్భుతంగా నటించిందీ తెలుగమ్మాయి. అంజలి నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. తాజాగా ఈ సినిమా రిజల్ట్ పై అంజలి ఆసక్తికర కామెంట్స్ చేసింది . ఆమె నటించిన మదగజరాజ జనవరి 31న రిలీజ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంటోన్న ఆమె ఇలా చెప్పుకొచ్చింది. ' ఓ నటిగా నేను నా రెస్పాన్సిబిలిటీని మాత్రమే తీసుకోగలను కదా. నన్ను నమ్మి నా పాత్రను డిజైన్ చేసినపుడు దానికి మనం 100 శాతం పని చేశామా లేదా అనేదే నా బాధ్యత. అక్కడితోనే నా పనైపోతుంది. మా సినిమాను జనాలు ఆదరించాలన్నది మా తపన. అందుకోసం ప్రమోషన్స్‌కు వెళ్తుంటాం. ప్రేక్షకులకు మా సినిమా చూడమని చెప్తాం. గేమ్ ఛేంజర్ చూసిన జనరల్ ఆడియన్స్ ఎవరూ కూడా సినిమా బాగోలేదని చెప్పలేదు. ఒక మంచి సినిమా చూసాం అని నాకు చెప్పారు. ఒక సినిమా బాగుండటం వేరు, మంచి సినిమా అనడం వేరు. గేమ్ ఛేంజర్ మంచి సినిమా నేను చాలా బాగా చేశాను అని చెప్పారు. అయినా గేమ్ ఛేంజర్ గురించి మాట్లాడాలంటే దానికోసం ప్రత్యేక ఇంటర్వ్యూ పెట్టాలి. ఎందుకనేది మీ అందరికీ తెలుసు' అని చెప్పుకొచ్చింది అంజలి.

# చెప్పకనే చెప్పింది..!



తొలిఅడుగు, సినిమా అగ్ర తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న రిలేషన్‌లో ఉన్నట్లు గత కొంతకాలంగా వార్తలొస్తున్నాయి. అయితే తామిద్దరం మంచి మిత్రులం మాత్రమేనని ఈ జంట అనేక సందర్భాల్లో స్పష్టం చేశారు. అయినా వారిద్దరి రిలేషన్‌కు సంబంధించిన వార్తలు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రష్మిక మందన్న తన భాగస్వామి గురించి మాట్లాడిన మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

తాను రిలేషన్‌షిప్‌లో ఉన్నానని కన్‌ఫర్మ్ చేసిన రష్మిక మందన్న.. భాగస్వామి పేరును మాత్రం చెప్పడానికి ఇష్టపడలేదు. ఇదే ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది రష్మిక మందన్న. ఈ ప్రపంచంలో తన ఇల్లు అత్యంత అనందకరమైన ప్రదేశమని చెప్పింది. 'సక్సెస్, ఫెయిల్యూర్స్ వస్తూపోతుంటాయి.

కానీ ఇల్లు ఇచ్చే ఆనందం శాశ్వతం. నేను ఎప్పటికీ ఓ బాధ్యత కలిగిన కుమార్తెను, సోదరిని, భాగస్వామిని కూడా. వీరి చుట్టూ కలబోసిన జీవితానికి నేను ఎంతో విలువిస్తాను' అని రష్మిక మందన్న చెప్పింది. ఈ ఇంటర్వ్యూలో తన భాగస్వామి గురించి రష్మిక మందన్న ప్రత్యేకంగా ప్రస్తావించడంతో తన ప్రేమ వ్యవహారం గురించి చెప్పకనే చెప్పిందని సోషల్‌మీడియాలో నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.

# అఖండ 2పై స్పెషల్ ఫోకస్!



తొలిఅడుగు, సినిమా ఇప్పటి వరకు రీజినల్, ఇక మీదట నేషనల్ అంటున్నారు టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ. వరుస విజయాలతో సూపర్ ఫామ్‌లో ఉన్న బాలయ్య అప్ కమింగ్ సినిమాతో కొత్త టార్గెట్ సెట్ చేసుకున్నారు. ఆల్రెడీ రీజినల్ మార్కెట్‌లో తిరుగులేదని ప్రూవ్ చేసుకున్న నందమూరి హీరో, నెక్స్ట్ మూవీతో నార్త్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు. సంక్రాంతి బరిలో డాకు మహారాజ్‌గా బిగ్ హిట్ అందుకున్న బాలయ్య, ఆల్రెడీ నెక్స్ట్ మూవీ పనులు స్టార్ట్ చేశారు. తన ఇమేజ్‌ను మార్చేసిన అఖండ సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న అఖండ 2 తాండవంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో నార్త్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు నందమూరి హీరో. అఖండ తొలి భాగంలో అఘోరా పాత్రతో పాటు ఫ్యామిలీ సెంటిమెంట్ మీద కూడా ఎక్కువగా ఫోకస్ చేశారు. ముఖ్యంగా బాలయ్య అభిమానులు కోరుకునే మాస్ యాక్షన్, పంచ్ డైలాగులు అఖండలో పుష్కలంగా ఉన్నాయి. అందుకే ఆ సినిమా అంత పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు సీక్వెల్ విషయంలో ఈ ఎలిమెంట్స్‌తో పాటు మరికొన్ని యాడ్ చేయబోతున్నారట. అఖండ 2తో నార్త్ మార్కెట్ మీద ఫోకస్ చేస్తున్న బాలయ్య, ఆ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకొని కథా కథనాలు సిద్ధం చేస్తున్నారు. సినిమా షూటింగ్‌ను కూడా మహాకుంభమేళాలో ప్రారంభించిన యూనిట్, అక్కడి ప్రేక్షకులకు నచ్చే రేంజ్‌లో మాస్ యాక్షన్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేస్తున్నారు. మామూలుగానే బాలయ్య, బోయపాటి కాంబో మీద ఓ రేంజ్ అంచనాలు ఉంటాయి. ఇప్పుడు అఖండకు సీక్వెల్ అనేసరికి ఆ అంచనాలు డబుల్ అయ్యాయి.

# నా జాబితాలో టాప్-5 భారత క్రికెటర్లు



తొలిఅడుగు డెస్క్ : టీమిండియా మాజీ సెలెక్టర్, కోచ్ వెంకటేష్ ప్రసాద్ ఆదివారం తన టాప్-5 భారతీయ క్రికెటర్ల జాబితాను తాజాగా సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ జాబితాలో అతను ఆధునిక క్రికెట్ దిగ్గజాలుగా చెప్పుకునే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, ధోనీ, జస్ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లను చేర్చలేకపోయారు. ఎందుకంటే.. అతని అభిప్రాయంలో ప్రస్తుత కాలంలో కొంతమంది ఆటగాళ్లు నిపుణులుగా నిలిచినా, గత కాలంలో ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరమని ఆయన భావిస్తున్నారు. ప్రసాద్ తన జాబితాను సోషల్ మీడియా వేదికగా జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వివరించారు. వెంకటేష్ ప్రసాద్ తన జాబితాలో తొలి నాలుగు స్థానాలను సచిన్ టెండూల్కర్, కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, అనిల్ కుంబ్లేలకు ఇచ్చారు. వీరు భారత క్రికెట్ చరిత్రలో టాప్ ఆటగాళ్లని ఆయన పేర్కొన్నారు. అయితే ఐదవ స్థానంలో రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్, గుండప్ప విశ్వనాథ్ ల పేర్లను వెంకటేష్ ప్రసాద్ సంయుక్తంగా ఉంచారు. వీటితోపాటు ప్రసాద్ అనేక ప్రశ్నలకు కూడా సమాధానమిచ్చారు. ఒక అభిమాని అతనిని ఆధునిక కాలంలో గొప్ప ఆటగాళ్ల గురించి అడిగితే అందుకు విరాట్ కోహ్లీ, బుమ్రా పేర్లను చెప్పాడు. మరొక అభిమాని అతని ఫేవరెట్ ప్లేయర్ల గురించి అడిగితే, ప్రసాద్ తన అభిమాన ఆటగాళ్లను వివిధ ఫార్మాట్లలో పేర్కొన్నారు. టెస్టు క్రికెట్లో ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్‌ను, వన్డేలో విరాట్ కోహ్లీని, టీ20లో హెన్రిచ్ క్లాసెన్‌ను తన ఫేవరెట్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు. వెంకటేష్ ప్రసాద్ భారత జట్టుకు ఆడిన తర్వాత కూడా సెలెక్టర్, కోచ్‌గా కూడా పనిచేశారు. ఆయన భారతదేశం తరపున 33 టెస్టులు, 161 వన్డే మ్యాచ్‌లు ఆడారు. 123 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లలో కర్నాటక జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ప్రసాద్, భారత క్రికెట్ చరిత్రలో తన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రసాద్ తన టాప్-5 క్రికెటర్ల జాబితాలో ఆధునిక దిగ్గజాలకు చోటు ఇవ్వకపోవడం, క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే గత కాలంలో ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం చాలా అవసరమనేది ప్రసాద్ భావన.

# టాప్-10లో కీస్, బడోసా



తొలిఅడుగు ,ఆస్ట్రేలియ : మహిళల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ విజేత మాడిసన్ కీస్, సెమీఫైనలిస్ట్ పౌలా బడోసా టాప్-10లో చోటు దక్కించుకున్నారు. ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీకి ముందు 19వ ర్యాంక్‌తో బరిలోకి దిగిన అమెరికాకు చెందిన కీస్.. టైటిల్ విజేతగా నిలిచింది. హోరాహోరీ ఫైనల్లో కీస్ 6-3, 2-6, 7-5తో టాప్‌సీడ్ సబలెంకాను చిత్తుచేసింది. దీంతో తాజా ర్యాంకింగ్స్‌లో కీస్ 4,680రేటింగ్ పాయింట్లతో ఏకంగా 7వ ర్యాంక్‌కు ఎగబాకింది. ఇక 11వ సీడ్, స్పెయిన్‌కు చెందిన బడోసా సంచలన విజయాలతో సెమీస్‌కు చేరి టాప్‌సీడ్ సబలెంక చేతిలో ఓటమిపాలైంది. బడోసా కెరీర్ బెస్ట్ 2వ ర్యాంక్‌ను గతంలో నిలిచినా.. ఈసారి 3,608రేటింగ్ పాయింట్లతో 10వ ర్యాంక్‌లో నిలిచింది. ఇక ఆస్ట్రేలియన్ ఓపెన్ రన్నరప్ సబలెంక 8,956 టాప్‌లో నిలువగా.. ఇగా స్వైటెక్(పోలండ్), కోకా గాఫ్(అమెరికా) టాప్-3లో ఉన్నారు. ఇక భారత మహిళల డబుల్స్ జోడీలు ప్రార్థన థోంబరే నాలుగు స్థానాలు ఎగబాకి 142వ స్థానంలో, రుతుజ భోసలే(198), అంకిత రైనా(210)వ స్థానాల్లో నిలిచారు. ఇక తాజా డబ్ల్యుటిఎ సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో యమలపల్లి సహజ(294), అంకిత రైనా(295, శ్రీవల్లి(332), వైదేహి(398) స్థానాల్లో ఉన్నారు.

# జస్‌ప్రీత్ బుమ్రా, స్మృతి మందనలకు ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు




తొలిఅడుగు, ఢిల్లీ : భారత మహిళా బ్యాటర్ స్మృతి మందానకు 2024 ఐసిసి వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు దక్కింది. గత ఏడాది వన్డే క్రికెట్‌లో మందాన అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 2024లో ఆమె రన్‌మెషీన్‌లా స్కోర్ చేసింది. కేవలం 13వన్డేల్లో 747 పరుగులు చేసింది. భారత జట్టు విజయాల్లో బ్యాటర్ మందాన కీలక పాత్ర పోషించింది. జూన్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో ఇండియా 3-0 తేడాతో గెలవడంలో కీలకంగా నిలిచింది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో.. తుది వన్డేల్లో సెంచరీతో చెలరేగింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసి తన సత్తా చాటిందామె. మహిళ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌లో .. మందానా కొత్త స్టాండర్డ్‌ను నెలకొల్పింది. ఓ క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. 2024లో ఆమె 13మ్యాచుల్లో 747 రన్స్ చేసింది. దీంతో మహిళల వన్డేల్లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ మందానా.. టాప్ స్కోరర్‌గా నిలిచింది. లౌరా వోల్వార్డ్ 697, టమ్మీ బీమౌంట్ 554, హేలే మాథ్యూస్ 469 రన్స్‌తో ఆ తర్వాత స్థానాల్లో ఉన్నారు. మందానా 57.86 సగటు, స్ట్రయిక్ రేట్ 95.15గా ఉంది. గత ఏడాది మందానా.. నాలుగు వన్డే సెంచరీలు నమోదు చేసింది. మహిళల క్రికెట్‌లో ఇదో కొత్త రికార్డు. 2004లో వన్డేల్లో వందకుపైగా బౌండరీలను బాదింది. వీటిల్లో 95ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.

# షమీ ఫిట్‌గానే ఉన్నాడు కానీ..

తొలిఅడుగు డెస్క్ : మహ్మద్ షమీ ఫిట్‌గా ఉన్నప్పటికీ, ఇంగ్లండ్‌తో జరిగే టీ20ఐ సిరీస్‌లో ఆడకపోవడం గురించి అనుమానాలు వ్యక్తమయ్యాయి. కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించారు. షమీకి ఫిట్‌నెస్ సమస్యలు లేవని కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు, కానీ ప్రణాళిక ప్రకారం ఆడడం లేదు. భవిష్యత్తులో షమీకి సరైన ప్రణాళికతో తిరిగి జట్టులో భాగం కావాలని కోచ్-కెప్టెన్ నిర్ణయించారు. భారత క్రికెట్ జట్టు పేసర్ మహ్మద్ షమీ ఇటీవల ఇంగ్లండ్‌తో జరుగుతున్న టీ20ఐ సిరీస్‌లో ఆడకపోవడం పట్ల కొంతమంది అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే, షమీకి ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేవు అని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు. ఆయన ఆరోగ్యం గురించి ఎలాంటి సందేహాలు లేకపోయినా, షమీని ఆడించడంపై నిర్ణయం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షించారని కోటక్ తెలిపారు. 2023 నవంబర్‌లోని %వాణ×% ప్రపంచ కప్ ఫైనల్ నుండి భారత్ తరఫున ఆడిన షమీ, ప్రస్తుతం జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో పాల్గొనేందుకు ఎంపికయ్యాడు. 34 ఏళ్ల షమీ, తన ఫిట్‌నెస్‌పై ఎలాంటి ప్రశ్నలు లేవని కోటక్ అన్నారు. అయితే, "ఆడటం లేదా ఆడకపోవడం గురించి నేను సమాధానం ఇవ్వగలను కానీ," అని కోటక్ చెప్పారు. ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ వంటి ముఖ్యమైన ఈవెంట్‌లకు ముందు షమీకు సరైన ప్రణాళికను రూపొందించేందుకు కెప్టెన్ సూర్యకుమార్, కోచ్ గౌతమ్ బాధ్యత వహిస్తారని ఆయన తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో షమీకి చీలమండ శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, అతను ఆస్ట్రేలియా టెస్ట్ జట్టులో చేరాలని కోరినప్పటికీ, కాస్త సమయం తీసుకుని తిరిగి పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించలేకపోయాడు. ఇదే సమయంలో, అతను దేశీయ క్రికెట్‌లో మంచి ప్రదర్శన కనబర్చాడు, కానీ అంతర్జాతీయ ఫార్మాట్‌లో ఆడేందుకు పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండకపోవడం కారణంగా మొదటి రెండు టీ20లలో ఎంపిక కాకపోయాడు. కొంతమంది విమర్శకులు షమీ ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేసినప్పటికీ, కోటక్ షమీ ఆరోగ్యం పై పూర్తిగా సానుకూలంగా స్పందించారు. "షమీ ఫిట్‌గా ఉన్నాడు, కానీ ఎందుకు ఆడలేదు అనేది కోచ్-కెప్టెన్ నిర్ణయం," అని కోటక్ పేర్కొన్నారు. మహమ్మద్ షమీ ఇండియా తరఫున అత్యంత అనుభవం కలిగిన పేసర్‌గా పేరు పొందాడు. అతని గొప్ప ఆటతీరు, కీలక సమయాల్లో బౌలింగ్ చేసిన నైపుణ్యం భారత క్రికెట్ జట్టుకు అనేక విజయాలను అందించింది. గతంలో, షమీ అనేకసారి కీలక మ్యాచ్‌లలో జట్టు విజయం కోసం తన గొప్ప పేస్ బౌలింగ్‌ను ప్రదర్శించాడు. అయితే, ఇటీవల షమీ ఆరోగ్యం కారణంగా కొన్ని సందేహాలు చెలరేగాయి. కానీ కోచ్ కోటక్ స్పష్టం చేసినట్లుగా, అతని ఫిట్‌నెస్‌కు ఎలాంటి సమస్యలు లేవని, క్రికెట్‌లో తిరిగి ఒత్తిడి వర్క్‌లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు సరైన ప్రణాళిక ఇప్పటికే ఉంది.

# టీ20 నుంచి సంజూ శాంసన్ ఔట్



తొలిఅడుగు, ఢిల్లీ : భారత్ వర్సెస్ ఇంగ్లండ్ జట్ల మధ్య మూడో టీ20ఐ మ్యాచ్ రాజ్ కోట్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్ నుంచి టీమిండియా స్టార్ ప్లేయర్ సంజూ శాంసన్ తప్పుకోవచ్చని తెలుస్తోంది. అందుకు గల కారణాలు ఓసారి చూద్దాం. ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత జట్టు 2-0 ఆధిక్యంలో నిలిచింది. టీమ్ ఇండియా తన మొదటి రెండు మ్యాచ్‌లను గెలుచుకుంది. ఇప్పుడు భారత జట్టు మరో మ్యాచ్ గెలిస్తే సిరీస్ కూడా గెలుచుకుంటుంది. సిరీస్‌లో ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ జనవరి 28 మంగళవారం రాజ్‌కోట్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో కూడా కొన్ని మార్పులు కనిపించవచ్చు. అయితే, ఈ మ్యాచ్ నుంచి సంజూ శాంసన్‌ను తొలగించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను తొలగిస్తే మరికొందరు ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. శివమ్ దూబే, రమణదీప్ సింగ్ వంటి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. ఒకవేళ సంజూ శాంసన్‌ను తొలగిస్తే ఈ ఆటగాళ్లకు ప్లేయింగ్ ఎలెవన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. దీంతో టీమిండియా బెంచ్ స్ట్రెంగ్త్ కూడా చెక్ పెట్టనుంది. శివమ్ దూబే, రమణదీప్ ఎలా రాణిస్తున్నారో తెలుసుకునే అవకాశం టీమ్ మేనేజ్‌మెంట్‌కు లభిస్తుంది.సంజూ శాంసన్ ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌ల్లో అంతగా రాణించలేదు. తొలి మ్యాచ్‌లో శుభారంభం అందించినా పెద్ద ఇన్నింగ్స్‌గా మలచలేకపోయాడు. ఆ తర్వాత రెండో మ్యాచ్‌లో పూర్తిగా ఫ్లాప్ అయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో, సంజూ శాంసన్‌ని తొలగించి, అతనికి కొంత అవకాశం ఇవ్వాలి. తద్వారా అతను ఎందుకు నిరంతరం ఫ్లాప్ అవుతున్నాడో తనను తాను విశ్లేషించుకునే అవకాశం ఉంది.